మల్లాపూర్: సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, నాయకులు, తదితరులు

మెట్‌పల్లి: పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

మల్యాల: కొండగట్టులో సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు, తదితరులు

పాపన్న పోరాటం స్ఫూర్తిదాయకం

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా జయంతి వేడుకలు
- పాపన్నకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, అధికారులు

జగిత్యాల/మెట్‌పల్లి/రూరల్/జగిత్యాల రూరల్ /సారంగాపూర్/మల్లాపూర్/ కోరుట్ల/రూరల్/ కొడిమ్యాల/ పెగడపల్లి/మేడిపల్లి/మల్యాల, ఆగస్టు 18: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాగా, జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జగిత్యాల గోపా ఆఫీసులో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. గోపా అధ్యక్షుడు దుర్గపు రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య గౌడ్, కోశాధికారి గుర్రం సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడు బాలుసాని సత్తయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బుర్ర శివకృష్ణ గౌడ్, సభ్యులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పూదరి సుధాకర్‌గౌడ్, నాయకులు సుఖేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుభాష్‌గౌడ్, రామాగౌడ్, కట్ట నర్సాగౌడ్, రంజిత్, మామిడిపెల్లి శ్రీనివాస్‌గౌడ్, మనోజ్‌గౌడ్, ప్రణయ్ పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగపూర్, ధరూర్, కల్లెడ గ్రామాల్లో సర్వాయి పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో కల్లెడ మాజీ సర్పంచ్ మహేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ పరశురాం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు, మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, గౌడ సంఘం నాయకులు పులి మల్లేశం, సుద్దాల రాజు, పులి నాంపెల్లి, వెంకటి, తిరుపతి, మహేశ్, శ్రీనివాస్, లింగం, రాములు, నాగయ్య, మధు, శ్రీకాంత్, ఎల్లయ్య, సాయి, సునీల్, జలపతి, సురేశ్, గంగారాం, తాళ్ల లచ్చయ్య, శివ, నేరెళ్ల రాజన్న, మధు, శ్రీనివాస్, అంకతి మౌళి, ఎల్లయ్య, రాజమౌళి, రాజయ్య, గంగన్న, అంజి, రమేశ్, సత్యం, రవి, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ సర్పంచ్ పర్వతం రమేశ్, గౌడ సంఘం నాయకులు పూర్ణచందర్, జీ శంకర్, పర్వతం శంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు సిరిపూర్, రేగుంట, సాతారం గ్రామాల్లో సర్వాయి పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లాపూర్, సిరిపూర్ గ్రామాల్లో నిర్వహించిన జయంతి వేడుకలకు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల హాజరయ్యారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దేవ మల్లయ్య, బండి లింగస్వామిగౌడ్, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, రంగు రామాగౌడ్, ఏనుగు రాంరెడ్డి, భూక్యా గోవింద్‌నాయక్, బీ అంజిరెడ్డి, ముద్దం సత్యనారాయణగౌడ్, ఆకుతోట రాజేశ్, కోటగిరి ఆనంద్‌గౌడ్, పెరుమాండ్ల రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో గౌడ సంఘం నాయకులు అన్నం అనిల్, తిరుమల గంగాధర్,

జగిత్యాల: పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాల వేస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు, తదితరులు

పోతుగంటి శ్రీనివాస్, మద్దుల గంగాధర్, లక్ష్మీరాజం, మహేశ్, రవిశంకర్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. కొడిమ్యాలలో పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం రవి, నారాయణగౌడ్, వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు. మల్యాల మండలంలో గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్, యూసుఫ్‌నగర్, సంగెం గ్రామాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. అయిలాపూర్‌లో సర్వాయి పాపన్న విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులతో కలిసి ఈతమొక్కలు నాటారు. పెగడపల్లిలోని పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు బుర్ర రాములుగౌడ్, నాగుల రాజశేఖర్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, మెరుగు శ్రీనివాస్, మల్లారెడ్డి, సతీశ్, శ్రీనివాస్, జితేందర్, చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో మాజీ ఎంపీపీ ఉమాదేవి, మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి, మధుకర్, అరుణ, రఘు, స్వప్న, శంకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అర్జున్, ఆర్బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు భూమారెడ్డి, సామాజిక ఉద్యమకారుడు రవిగౌడ్, నాయకులు మల్లేశ్‌గౌడ్, సంజీవ్, మారుతిగౌడ్, భూమేశ్‌గౌడ్, రాజేందర్, ఎండీ అజీమొద్దీన్, రాజరెడ్డి, శంకర్‌గౌడ్, తిరుపతి, నరేశ్‌గౌడ్, విజయ్ మల్లేశం గౌడ్, శర్వానంద గౌడ్ పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, ఆత్మనగర్ గ్రామాల్లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఆత్మనగర్, వెల్లుల్ల గ్రామాల్లోని పాపన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెల్లుల్లలో గౌడ సంఘం అధ్యక్షుడు జుంగుల మారుతిగౌడ్, నాయకులు కోలు పెద్దగంగారాం, బత్తిని శంకర్‌గౌడ్, జుంగుల రవిగౌడ్, మోతె గణేశ్, సతీశ్, రమేశ్, నరేందర్, ఉత్కం శ్రీధర్, వంశీ, వినయ్, ఆత్మనగర్‌లో గౌడ సంఘం అధ్యక్షుడు రాజమల్లయ్య, విజయ్, నాయకులు జరుపుల రాజేందర్, రాములు, శ్రీధర్, మారుతి పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్: కల్లెడలో పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు

మేడిపల్లి: పోరుమల్లలో పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కోరుట్ల: పట్టణంలో...

కొడిమ్యాల: మండల కేంద్రంలో..

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

పోరాట యోధుడు సర్వాయి పాపన్న

ధర్మపురి: పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

ధర్మపురి, ఆగస్టు 18: పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన స్థానిక పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గౌడ కులస్తుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, నాయకులు దినేశ్, లక్ష్మణ్, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

గొల్లపల్లి, ఆగస్టు 18: సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. చిల్వాకోడూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బహుజనులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిషాంత్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు దాసరి గంగన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, నాయకులు భీమ సంతోష్, శ్రీనివాస్, బుజ్జన్న, కొమురయ్య పాల్గొన్నారు.

గోదావరినదిలో మృతదేహం లభ్యం

మల్లాపూర్, ఆగస్టు 18: మల్లాపూర్ మండలం ఓబులాపూర్ శివారులోని బాదనకుర్తి వంతెన సమీపంలో గోదావరినదిలో ఆదివారం మృతదేహం లభ్యమైంది. మెట్‌పల్లి పట్టణానికి చెందిన కర్నవత్తుల దేదీప్య (30)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శేషుబాబు-దేదీప్య దంపతులకు కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్యాభర్తలకు గొడవలు జరుగుతుండగా, నాలుగు రోజుల క్రితం దేదీప్య ఇంట్లోంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఓబులాపూర్ శివారులోని బాదనకుర్తి వంతెన సమీపంలో గోదావరినదిలో మృతదేహం లభ్యమైంది. ఆమె గోదావరినదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అధికారులకు సత్కారం

వెల్గటూర్, ఆగస్టు 18: వెల్గటూర్ ఎంపీడీవో ఆకుల సంజీవరావు, పంచాయతీరాజ్ ఇంజినీర్ రాజ్‌కుమార్ బదిళీపై వెళ్లారు. కాగా, ఆదివారం వారిని మాజీ ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, చల్లూరి రాంచందర్‌గౌడ్, గెల్లు చంద్రశేఖర్, గూడ రాంరెడ్డి, రాంబాబు, కందివిష్ణు, మొగిళి, జగదీశ్వర్‌రెడ్డి, మురళి, స్వామి, లచ్చయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కేంద్రమంత్రి పరామర్శ

శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

మల్యాల, ఆగస్టు 18: మండలంలోని రామన్నపేట గ్రామంలో వకుళాభరణం శ్రీనివాస్-అరుణ దంపతులు, మద్దుట్లలో బీజేపీ కార్యకర్త ముసికెల నరేందర్, మల్యాలలో బీజేపీ నాయకుడు గుండేటి గంగారాం సతీమణి లావణ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు బొడిగ శోభ, ముదుగంటి రవీందర్‌రెడ్డి, నేరెళ్ల శ్రవన్, బొట్ల ప్రసాద్, వెంకటస్వామి యాదవ్, కెల్లేటి రమేశ్, నులుగొండ సురేశ్, గాజుల మల్లేశం, మహిపాల్‌రెడ్డి, బొడిగ సురేశ్, బూరుగుపల్లి అనిల్, ఇంద్రిప్యాల రాజ్‌కుమార్, కొల్లూరి గంగాధర్, చక్రం గౌడ్, గౌతంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల, ఆగస్టు 18: జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో వాకింగ్‌ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్, ట్రెజరర్ సునీల్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను విశ్వకర్మ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌గా నామకరణం చేసి పరిశ్రమల శాఖకు అనుసంధానం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జిల్లా సభ్యులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చింతల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి జలందర్, కోశాధికారి శ్రీకాంత్ చారి, కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్, నాయకుడు రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠరథం విరాళం

పెగడపల్లి, ఆగస్టు 18: పెగడపల్లికి చెందిన చింతకింది సత్యనారాయణ స్మార్థం ఆయన కుమారులు కిరణ్, కిశోర్, రఘు, సతీమణి అనసూర్య ఆదివారం వైకుంఠ రథాన్ని అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎసిబి మెట్‌పల్లి శాఖ-20412, మెట్‌పల్లి, జగిత్యాల జిల్లా - 505325
స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎసిబి శాఖ-20412**, అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు **11-06-2024 తేదీగల డిమాండ్ నోటీస్** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **11.06.2024 నాటికి రూ.7,51,524/- (ఏడు లక్షల యాభై ఒక్క వేల ఐదువందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు. **రుణగ్రహీత: 1. శ్రీ సుంకం శ్రీనివాస్, తండ్రి భూమయ్య, 2. శ్రీ సుంకం మహేందర్, తండ్రి భూమయ్య, ఇ.నెం. 3-1-9, పోస్ట్ ఆఫీస్ రోడ్, వెజిటబుల్ మార్కెట్ రోడ్, మెట్‌పల్లి-505325. అకౌంట్ నం: 39199981190 CC, 40563450064 T/L.**
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకం దారు దిగువ వివరించబడిన ఆస్తిని **14-08-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/ హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **13-08-2024 నాటికి రూ.7,63,499 (ఏడు లక్షల అరవై మూడు వేల నాలుగు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని దానిపై సదరు మొత్తం కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎసిబి శాఖ-20412, మెట్‌పల్లి** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

ఆస్తి 1: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 1625/08, తేదీ: 24-12-2008 ప్రకారం **శ్రీ సుంకం మహేందర్, తండ్రి భూమయ్య** పేరున, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెట్‌పల్లి, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లా పరిషత్, కరీంనగర్ పరిధిలో కరీంనగర్ జిల్లా, మునిసిపాలిటీ మరియు రెవెన్యూ మండల్ మెట్‌పల్లి, మెట్‌పల్లి టౌన్, మార్కెట్ రోడ్డు వద్ద ఉన్న 74.50 చ॥గజాల విస్తీర్ణంలో మునిసిపల్ డోర్ నం. 3-1-4/B పాతది 3-1-8 కొత్తది గల ఆర్‌సీసీ ఇంటి ఆస్తి యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: సుంకం శ్రీనివాస్ ఇ.నెం. 3-1-9 యొక్క ఇల్లు, దక్షిణం: నాంపల్లి మారుతి యొక్క ఇల్లు తూర్పు: మెయిన్ రోడ్డు, పడమర: సుంకం శ్రీనివాస్ ఇ.నెం. 3-1-9 యొక్క ఇల్లు.
ఆస్తి 2: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 1623/08, తేదీ: 24.12.2008 ప్రకారం **శ్రీ సుంకం శ్రీనివాస్, తండ్రి భూమయ్య** పేరున రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెట్‌పల్లి, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లా పరిషత్, కరీంనగర్ పరిధిలో కరీంనగర్ జిల్లా మునిసిపాలిటీ మరియు రెవెన్యూ మండల్ మెట్‌పల్లి, మెట్‌పల్లి టౌన్, వెజిటబుల్ మార్కెట్ రోడ్డు వద్ద ఉన్న 232.00 చ॥గజాల విస్తీర్ణం మునిసిపల్ డోర్ నం. 3-1-9 గల నివాసపు ఇంటి ఆస్తి యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: జోగ జనార్దన్ & ఇతరులు & బి.రమేష్ యొక్క ఆస్తి, దక్షిణం: MD యూనీస్ యొక్క ఆస్తి, తూర్పు: సుంకె మహేందర్ & మెయిన్ రోడ్డు & పి.రాములు ఆస్తి, పడమర: M.నర్సిములు ఆస్తి.

ప్రదేశం: మెట్‌పల్లి
తేది: 14.08.2024
అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వ్యవసాయ కూలీ మృతి

కోరుట్ల, ఆగస్టు 18: పట్టణంలోని ఎస్కోనిగుట్టకాలనీకి చెందిన సాయిలు (45) అనే వ్యవసాయ కూలీ పొలం పనులకు వెళ్లి ఆదివారం మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ శివారులోని ఓ రైతు పొలంలో యూరియా చల్లెందుకు సాయిలు వెళ్లాడు. పనులు ముగించుకొని బహిర్భూమికి వెళ్లగా అక్కడే కుప్పకూలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ కిరణ్‌కుమార్ ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. సాయిలు భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అంజన్న ఆలయానికి విరాళం

మల్యాల, ఆగస్టు 18: కొండగట్టు అంజన్న ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా భగత్‌నగర్‌కు చెందిన వెంకటరమణ రూ. 50 వేలు ఆదివారం ఆలయ సిబ్బంది రాజేందర్‌రెడ్డికి అందజేశారు. దాతతో పాటు ఆయన కుటుంబసభ్యులతో ప్రధాన ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉచిత వైద్య శిబిరం

మేరు సంఘ సభ్యుడిని పరీక్షిస్తున్న వైద్యుడు

జగిత్యాల, ఆగస్టు 18: కరీంనగర్‌లోని మెడికవర్ దవాఖాన, జగిత్యాల మేరు సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ద్వారకానగర్‌లో గల మేరు సేవా సంఘ భవనంలో సంఘ సభ్యులకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు అనీష్, హర్షిత్ వివిధ పరీక్షలు చేశారు. మెడికవర్ దవాఖాన సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మేరు సంఘం సభ్యులు మల్లేశం, నారాయణ, రాధాకిషన్, గణేశ్, దవాఖాన మార్కెటింగ్ మేనేజర్ కరుణాకర్, చంద్రశేఖర్, సాయితేజ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జగిత్యాల రూరల్, ఆగస్టు 18: మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దేవేందర్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 28,500 ఆర్థిక సాయం మంజూరైంది. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారుకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొలగాని సత్యం, మెండె రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతను సన్మానించిన ఎమ్మెల్సీ

జగిత్యాల రూరల్/మల్లాపూర్, ఆగస్టు 18:మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత గణవేని మల్లేశ్‌యాదవ్ జిల్లా వ్యాప్తంగా చేసిన సామాజిక సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ నంది అవార్డు అందజేశారు. కాగా, జగిత్యాలలోని నివాసంలో ఎమ్మెల్సీ రమణను ఆదివారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లేశ్‌యాదవ్‌ను ఎమ్మెల్సీ సన్మానించారు.

ఎమ్మెల్సీ పరామర్శ

సారంగాపూర్, ఆగస్టు 18: బీర్‌పూర్ మండల కేంద్రంలోని పూడూరి లింగన్న ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలింది. కాగా, ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించి, కొంత నగదు అందజేశారు. అలాగే, మండల కేంద్రానికి చెందిన చెట్‌పెల్లి దేవయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, ఉమ్మడి మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు జితేందర్ యాదవ్, నాయకులు సుభాష్, ధనుంజయ్, శేఖర్, తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సారంగాపూర్, ఆగస్టు 18: సారంగాపూర్‌లోని కస్తూర్బాలో అసిస్టెంట్ కుక్ (రెండు) పోస్టులను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో భీమయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7వ తరగతి ఉత్తీర్ణులై, మండలానికి చెందిన మహిళలు అర్